నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

మంగళవారం 17 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 17, 2023
MEDAK
పేజీలు : 12
PAGES




సిద్దిపేటలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్థిక,వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు



# నేడు సిద్దిపేటకు జనహృదయ నేత

**బీఆర్ఎస్ అధినేత,** ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం సిద్దిపేటకు రానున్నారు. సిద్దిపేట శివారులోని సిరిసిల్లకు వెళ్లే రహదారిలో నిర్వహించే ప్రజా ప్రగతి ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. సాయంత్రం జరిగే సభకు నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో జనం హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమవగా, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. సోమవారం ఆర్థిక,వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు. సభకు వచ్చే జనానికి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. సీఎం కేసీఆర్ రాక కోసం హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రసంగం కోసం అన్ని వర్గాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

- సిద్దిపేట, అక్టోబర్16



సిద్దిపేటలో సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

- సిద్దిపేటలో సీఎం కేసీఆర్ ప్రజా ప్రగతి ఆశీర్వాద సభ
- ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్న బీఆర్ఎస్ అధినేత
- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీస్ ఉన్నతాధికారులు
- గులాబీమయమైన సిద్దిపేట పట్టణం

మధ్యపేజీల్లో..

## రత్నమ్మ మృతికి ప్రముఖుల నివాళి



సీఎం ఓఎస్డీ రాజశేఖర్‌రెడ్డిని ఓదారుస్తున్న మంత్రి హరీశ్‌రావు

- సీఎం కేసీఆర్ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డికి మాతృవియోగం
- అంత్యక్రియలకు హాజరైన మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి
- నివాళులర్పించిన సీఎం ఓఎస్‌డీ స్మితాసబర్వాల్, ఐజీ కమలాసన్‌రెడ్డి
- హైదరాబాద్‌లో కుటుంబసభ్యులను పరామర్శించిన మంత్రి కేటీఆర్
- డి.ధర్మారం గ్రామంలో విషాదం

నిపుణ IVలో..

## బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

- మెదక్‌లో కాంగ్రెస్, బీజేపీకి బిగ్‌షాక్
- పద్మక్కకు మద్దతు తెలుపుతున్న అన్నిపార్టీల నాయకులు
- మెదక్‌లో 21వ వార్డు బీజేపీ కౌన్సిలర్ బీఆర్ఎస్‌లో చేరిక
- నిజాంపేట మండలం నుంచి 550 మంది చేరిక
- బీఆర్ఎస్ గూటికి ఫరీద్‌పూర్ కాంగ్రెస్ నాయకులు

3



బీజేపీ కౌన్సిలర్ నిర్మలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ నియోజకవర్గంలో** ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి అన్ని పార్టీల నేతల మద్దతు రోజురోజుకూ పెరుగుతున్నది. పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపిస్తేనే నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని 21వ వార్డు బీజేపీ కౌన్సిలర్ నిర్మలాభూషణంతో పాటు 60మంది బీజేపీ కార్యకర్తలు, హవేళీఘనపూర్ మండలంలోని ఫరీద్‌పూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు 80మంది, నిజాంపేటలో వంజరి సంఘం ఆధ్వర్యంలో 550 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో మహిళలు, రైతులు, పింఛన్‌దారులు, దివ్యాంగులతో పాటు అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే విధంగా ఉందని పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని, అందరూ ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

- మెదక్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ)

## తనిఖీలు ముమ్మరం

- డబ్బు, మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- మెదక్ జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు
- ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా పర్యవేక్షణ
- రంగంలోకి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు
- ఇప్పటికే రూ.27.42 లక్షలు పట్టివేత

6



మెదక్ మండలం మాచవరం వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల వాహన తనిఖీని పరిశీలిస్తున్న మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా (ఫైల్)

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం అక్రమ రవాణాకు కళ్లెం వేసేందుకు చెక్‌పోస్టుల ఏర్పాటుతో పాటు మెదక్ జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం పది ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఇప్పటికే రంగంలోకి దిగాయి. షెడ్యూల్ వచ్చిన నాటి నుంచే ఎన్నికల జిల్లా అధికారి, కలెక్టర్ రాజర్షి షా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. తనిఖీల్లో పట్టుకున్న మద్యం, డబ్బులను ఫొటోలు, వీడియోలు తీస్తూ ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఏడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయగా, ఇప్పటివరకు రూ.27.42 లక్షలు పట్టుకున్నారు.

- మెదక్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ)